

keratam.in www.digital.keratam.in

కెరటం

శుక్రవారం, 27 జనవరి 2023 పేజీలు 08

# మువ్వన్నెల జెండా





# మురవంగా..

74వ గణతంత్ర దినోత్సవము సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వాడవాడలా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నూతనంగా నిర్మించిన కల్టెకర్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడె జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ జెండాను ఎగురవేశారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం వృత్తిలో ప్రతిభ కనబరచిన వారికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎస్పీ డాక్టర్ వినిత్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కలెక్టర్ తన ప్రసంగాన్ని అందజేశారు.

శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- వాడవాడలా మురిసిన జాతీయ పతాకం
- కొత్త కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఎగురవేసిన కలెక్టర్ అనుదీప్
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు
- వృత్తిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత













# తిరోగమనంలో దేశం



- రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా సాగుతున్న పాలన
- ప్రపంచ దేశాల్లో దిగజారుతున్న దేశ కీర్తి
- సామాన్య ప్రజలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ
- కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయజెండా ఆవిష్కరించిన ఎడవల్లి

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

మన భారతదేశం తిరోగమనంలో ఉందని, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారని, ప్రపంచ దేశాల్లో దేశ కీర్తి దిగజారుతున్నదని, సామాన్య ప్రజలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవము సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం రైటర్ బస్తిలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, బూడిదగడ్డ, రుద్రంపూర్ సెంటర్, చుంచుపల్లి కోటి సెంటర్ నందు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు.

ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని, 1950 జనవరి 26 భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మర్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారని తెలిపారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వాతంత్ర గణతంత్రంగా అవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారని, జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రకమైన కారణం ఉందని పేర్కొన్నారు. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ నీ ఆ రోజే ప్రకటించుకుందని, అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారన్నారు. రాజ్యాంగం అణువు అణువులో జీవం నింపి నెల మీద ప్రతి జీవరాశికి మనుగడ చూపి ఎన్నో ఆశలతో ఆశయాలతో ప్రజల కొరకు ప్రజల చేత ప్రజలే పాలకులుగా ఏర్పడిందన్నారు. మన ప్రజాస్వామ్య రాజ్యాంగం భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదని, భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతుల, భిన్న మతాలు భిన్న సంస్కృతులు విభిన్న ప్రాంతాలు ఉండటం వల్ల అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలని చేసే ప్రయత్నంలో మన రాజ్యాంగం రాయడానికి 2 సంత్సరాముల 11నెలల 18 రోజులు పట్టిందని, ప్రపంచంలో దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాన్ని రాజ్యాంగ రచన కమిటీ అద్యక్షులు డాక్టర్ బి అర్ అంబేత్కర్ అధ్వర్యంలో రూపొందించారని తెలిపారు. నేడు మోడీ అమలు చేస్తున్న సంస్కరణ మూలంగా సామాన్య ప్రజానీకం మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని విమర్శించారు. ప్రపంచ దేశాల్లో మన రూపాయి విలువ నానాటికీ పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,బీసీ సెల్ చుంచుపల్లి మండల అధ్యక్షులు సిరంగి శ్రీను, లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు జలీల్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు డేవిడ్ రాజు, యూత్ నాయకులు కోటి, పాత కొత్తగూడెం రాజు, అక్బర్, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం, బొజ్జ వెంకటస్వామి, జక్కుల శ్రీను, మైనార్టీ టౌన్ మహిళ అధ్యక్షురాలు జరీనా, మహిళ పట్టణ అధ్యక్షురాలు వాలి, పట్టణ మహిళ నాయకురాలు చంద్రకళ, లీగల్ సెల్ నియోజకవర్గ నాయకులు అరకల కరుణాకర్, ధన్‌బాద్ సునీల్, పాల్వంచ పట్టణ మైనార్టీ అద్యక్షులు చాంద్ పాషా, పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి, కాంగ్రెస్ నాయకులు వెలేటి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వరరావు, కొండ వెంకన్న గౌడ్, శ్రీనివాస్ రావు, సుబ్బారెడ్డి, కలిపాక సత్యనారాయణ, సారంగా ఫాని పుల్లురి కుమార్, ఫైజుద్దిన్, థామస్, గడ్డిగుట్ట నరేష్, సంతోష్, చుంచుపల్లి యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, పట్టణ ఎస్టి సెల్ నాయకులు భూక్యా శ్రీనివాస్, చుంచుపల్లి మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, మొద్దు శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.





# హత్ సే హత్ జోడో యాత్ర ప్రారంభం

- జోడో యాత్రకు ప్రజలు బ్రమ్మ రథం పట్టారు
- టిపీసీసీ జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ
- హత్ సే హత్ జోడో యాత్ర ప్రారంభించిన ఎడవల్లి కృష్ణ




**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

ఏఐసీసీ ఆదేశాల మేరకు భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పాతాకావిష్కరణ అనంతరం ఏఐసిసి, పిసిసి అదేశనురం టిపీసీసీ జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో గొల్లగుడెం నందు జోడో యాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా ఏడవల్లి కృష్ణ ప్రతి ఇంటింటికీ వెళ్లి రాహుల్ గాంధీ సందశం కాంగ్రెస్



పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు దేశ,రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏమి చేసింది ఏమీ చేయబోతుంది అనే అంశాలపై తుచ తప్పకుండా వివరించారు,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ చెప్పినట్టు పేద ఇంటి కళ,నిరుద్యోగ భృతి,రైతుల రుణమాఫీ,దళితులకు మూడు ఏకరాల భూమి,రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ చెప్పిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తామని ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి వివరించడం జరిగింది అదే విధంగా బి.అర్.యస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యేతిరెక విధానాలను ఎండగడుతూ ప్రజలకు బి.అర్.యస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చడం కాకుండా ప్రజలను ఎలా ధగ చేస్తున్నారో ప్రజల కళ్ళకు కట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,బీసీ సెల్ చుంచుపల్లి మండల అధ్యక్షులు సిరంగి శ్రీను, లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, ఐఎన్‌టీయూసీ నాయకులు జలీల్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు డేవిడ్ రాజు, యూత్ నాయకులు కోటి, పాత కొత్తగూడెం రాజు, అక్బర్, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం, బొజ్జ వెంకటస్వామి, జక్కుల శ్రీను, మైనార్టీ టౌన్ మహిళ అధ్యక్షురాలు జరీనా, మహిళ పట్టణ అధ్యక్షురాలు వాలి, పట్టణ మహిళ నాయకురాలు చంద్రకళ, లీగల్ సెల్ నియోజకవర్గ నాయకులు అరకల కరుణాకర్, ధన్‌బాద్ సునీల్, పాల్వంచ పట్టణ మైనార్టీ అద్యక్షులు చాంద్ పాషా, పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి, కాంగ్రెస్ నాయకులు వెలేటి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వరరావు, కొండ వెంకన్న గౌడ్, శ్రీనివాస్ రావు, సుబ్బారెడ్డి, కలిపాక సత్యనారాయణ, సారంగా ఫాని పుల్లురి కుమార్, ఫైజుద్దిన్, థామస్, గడ్డిగుట్ట నరేష్, సంతోష్, చుంచుపల్లి యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, పట్టణ ఎస్టి సెల్ నాయకులు భూక్యా శ్రీనివాస్, చుంచుపల్లి మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, మొద్దు శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

## పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ పి.విజయ్ కుమార్**

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ సెకండ్ ఇయర్, ఫైనల్ ఇయర్ చదివే విద్యార్థులు ఎగ్జామ్ ఫీజు ఇప్పటివరకు కట్టని వారికి అపరాధ రుసుము రూ.500తో 6 ఫిబ్రవరి 2023 వరకు గడువు పొడిగించినట్లు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ పి విజయ్ కుమార్ తెలియజేశారు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫీజులు ఆన్లైన్ ద్వారా www.braouonline.in/ చెల్లించవలెనని, వివరాలకు 738292 9727 సంప్రదించాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నాక్ అక్రిడేషన్‌కి వెళ్తున్నందున విద్యార్థులు తమ ఈమెయిల్ కి వచ్చే ఫీడ్బ్యాక్ ఫామ్‌ని తప్పకుండా నింపాలని ఈ వివరాలకు స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ పి విజయ్ కుమార్ సూచించారు.



## ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు

- భారత రాజ్యాంగాన్ని కాపాడి, పూర్తి స్థాయిలో అమలు పరచడమే బీఎస్పీ లక్ష్యం
- యెర్రా కామేష్ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో, పలు ప్రాంతాల్లో 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు కష్టపడి ఎన్నో వ్యయ ప్రయాసలాకు ఓర్చి రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా నేడు బడుగు,బలహీన, వెనుకబడిన వర్గాల వారు చట్టసభల్లో, విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నతస్థాయికి చేరగలుగుతు న్నారన్నారు. ప్రజాస్వామ్య భారతదేశం ఒకే తాటిపై నిలిచిందంటే అది రాజ్యాంగం వల్లే సాధ్యమైందని రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక, అదేశిక సూత్రాలతో సమాన హక్కులను కల్పించారని వీటిని పూర్తిగా అమలుచేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని దాన్ని కాపాడి,పూర్తిస్థాయిలో అమలు పరచడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జున్ రావు,సాయి,మాలోత్ వీరు నాయక్,చెనిగారపు నిరంజన్ కుమార్,నాగుల రవికుమార్,అల్లకొండ శరత్ పాల్గొన్నారు.







## సింగరేణి సిగలో మువ్వన్నెల జెండా

# రెపరెపలు

- ప్రకాశంలో స్టేడియంలో అంబరాన్ని అంటిన సంబురాలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్య అతిథులు
- ఉత్తమ సింగరేణియన్లు, ఉత్తమ అధికారులకు ఘన సత్కారం
- భారతీయుడుగా పుట్టినందుకు గరివిస్తున్నా
- సింగరేణి డైరెక్టర్ (పా అండ్ ఓపి) ఎస్.చంద్రశేఖర్

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్ అండ్ పిసి సిబ్బంది ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి డైరెక్టర్ ఫైనాన్స్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్పొరేట్ ఏరియాలోని కార్మికులకు, కార్మిక నాయకులకు, సూపర్వైజర్లకు, అధికారులకు, ఇతర సిబ్బందికి 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తరువాత విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే ఎస్ఎస్ఓ జాకీర్ హుస్సైన్‌కి ర్యాంక్ బహుమతి ప్రధానం చేశారు మరియు మొక్కల రాజశేఖర్‌కి సన్మానం చేశారు. అనంతరం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఉదయం ముఖ్య అతిథి డైరెక్టర్ (పా అండ్ ఓపి) ఎస్.చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్పొరేట్ ఏరియాలోని కార్మికులకు, కార్మిక నాయకులకు, సూపర్వైజర్లకు, అధికారులకు, ఇతర సిబ్బందికి 73వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ సింగరేణియన్లు, ఉత్తమ అధికారులుగా ఎంపికైన 12 మంది అభినందించారు. ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన వారు కూడా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సింగరేణి సహోద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, కార్మిక నాయకులకు, పత్రికా, మీడియా ప్రతినిధులకు కొత్తగూడెం పరిసర ప్రాంత, గ్రామ ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొ నేందుకు, భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాదించేందుకు గాను ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందిం చుకొని 1950 జనవరి 26వ తేదీన మన దేశం సర్వసత్తాక సార్వభౌమాధికార ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ భారతదేశం ప్రతి సంవత్సరం ఈ రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది. రాజ్యాంగ నిర్మాణములో డా. బిఆర్. అంబేద్కర్ కృషి వల్ల ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వాన్ని నేడు ఎంతో ప్రాముఖ్యత ఏర్పడింది అని, మన దేశం ఏటేటా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ తన ప్రతిభను మరింత మెరుగు పరుచుకుంటూ అగ్ర దేశాల సరసన నిలిచిందనడంలో ఎటువంటి సందేహం లేదు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగాన్ని రూపొందించుకొని సర్వ సత్తాక సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక గణతంత్ర దేశముగా భారత దేశము అవతరించినదని, భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగాన్ని రూపొందించుకొని సర్వ సత్తాక సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక గణతంత్ర దేశముగా భారత దేశము అవతరించిందని అన్నారు. స్వపరిపాలన లక్ష్యం తో సాధించుకొన్న గణతంత్ర రాజ్యాన్ని పరిరక్షించు కొనుట మనందరి భాధ్యత ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేశం నలుమూలల 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోనుటం జరుగుతున్నదని అన్నారు. సంస్థ అభివృద్ధికి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణ మరియు నాణ్యతతో కూడిన బొగ్గును వినియోగుదరులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు తమ విధులను సమర్దవంతంగా, సక్రమంగా రక్షణతో, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయవలసి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు.

దినదినాభివృద్ధి చెందుతూ తెలంగాణ రాష్ట్రంలోనూ దేశంలోని ప్రభుత్వ సంస్తలలోకెల్ల ప్రధమ స్థానంలో ఉండి నెంబర్ 1. బొగ్గు ఉత్పత్తి దారునిగా మన సింగరేణి అభివృద్ధి చెందాలని అందుకుగాను ప్రతి ఉద్యోగి అంకిత భావం తో పనిచేస్తు పని గంటలను సద్వినియోగ పరుచుకుంటూ క్రమశిక్షణతో ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని సంస్థ ప్రగతే రాష్ట్ర ప్రగతి అని రాష్ట్ర ప్రగతే దేశ ప్రగతి అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ సింగరేణి కుటుంబానికి మరొక్కమారు శుభాకాంక్షలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నానని అన్నారు. కార్పొరేట్ ఏరియా ఎలాంటి కార్యక్రమం నిర్వహించినా విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాద్యాయులకు, కార్మికులకు, పరిసర గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయుడుగా పుట్టినందుకు గరివిస్తున్నానని, జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ ముగుంచారు.

జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ కె.బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా డైరెక్టర్ పా ఎన్ బలరామ్, ఐఆర్ఎస్, డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, జిఎం పర్సనల్ ఆర్‌సి,ఐఆర్ అండ్ పిఎం ఏ.ఆనందరావు, జిఎం సిపిపి సిహెచ్ నర్సింహా రావు, టిబిజికేఎస్ అధ్యక్షులు బి వెంకట్ రావు, ప్రాతినిద్య సంఘం ప్రతినిధి డి.శేషయ్య, సిఎంఓఏఐ అద్యక్షులు వివి మధుకర్, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి.హనుమంత రావు, జిఎం ఈ అండ్ ఎం ఎల్‌వి గణపతి, సిఎంఓ బివి రావు, జిఎం విజిలెన్స్ పిచ్చయ్య శాస్త్రి, కార్పొరేట్ లోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, ఇతర కార్పోరేట్‌లోని వివిధ విధాగాల అధిపతులు, అధికారులు, ఇతర యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్పోర్ట్స్ సుపర్వైసర్లు సుందర్ రాజ్, ఎంసి పోస్నెట్, సమన్వయకర్తలు ఈఏ షరీఫ్, సాయికృష్ణ, సేవా సెక్రటరీలు, ఇతర అధికారులు, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం

- భిన్నత్వంలో ఏకత్వం సాధించుకునేందుకే రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం
- లౌకిక వ్యవస్థను కాలరీస్తున్న మోడీ సర్కారుపై ఉద్యమిద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినంగా గణతంత్ర దినోత్సవం



**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, ట్రాలీ అడ్డాలు, సిపిఐ జిల్లా కార్యాలయంతోపాటు వివిధ బస్తీలు, కార్మిక వాడలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు జనవరి 26న రాజ్యాంగ పరిరక్షణ దినంగా పాటిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సాబీర్ మాట్లాడుతూ సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజా స్వామిక గణతంత్ర దేశంగా అవతరించిన భారత దేశాన్ని పరిరక్షించుకోవడంతోపాటు మన గనతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి కులాల మధ్య చిచ్చు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కృషి వల్లే ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, దేశం ఏటేటా అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా కృషి చేయాల్సిన పాలకులు అందుకు భిన్నంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధంచి ఏడు పైబడినప్పటికీ ఆ స్వాతంత్ర్య ఫలాలు పేదల దరి చేరలేదన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, స్వాతంత్ర్య భారతంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడటానికి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలే కారణమన్నారు. ఈ పరిస్థితులను అదిగమించేందుకు ప్రజలు చైత్యవంతులై రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, , కె. రత్నకుమారి, బానోతు గోవిందు, భూక్య శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు పిడుగు శ్రీనివాస్, పోగుల కోటేశ్వర్రావు, బాగం మహేశ్వర్రావు, వనమా శ్రీలక్ష్మి, అబ్బులు, పాషా, షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, కొచ్చెర్ల జోసఫ్, షమీమ్, బడుగు భాస్కర్, అరెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బస్వాపురం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాలలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి, ఆటల పోటీల్లో పాల్గొన్న వారందరికీ పొల్నీడి నాగభూషణం 11వ వర్ధంతి సందర్భంగా వారి మనుమలు పొల్నీడి సీతారామయ్య, శివ, శ్రీకాంత్ సుమారు పదివేల రూపాయల విలువచేసే స్టీల్ క్యారేజ్ లు, స్టీల్ బాక్స్‌లు బహుమతులుగా అందచేశారు. శ్రీసాయి బంధు చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ అవుకు వెంకటేశ్వరరావు విద్యార్థులందరికీ పెన్ను, పెన్సిల్, బిస్కెట్ ప్యాకెట్ అందజేశారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.



## భారత రాజ్యాంగాన్ని కాపాడి, పూర్తి స్థాయిలో అమలు పరచడమే బిఎస్పీ లక్ష్యం..

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

భారత రాజ్యాంగాన్ని కాపాడి, పూర్తిస్థాయిలో అమలు పరిచడమే బిఎస్పీ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదుట జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక,ఆదేశిక సూత్రాలతో సమాన హక్కులను, రాజ్యాంగ పలాలు అందించారని వీటిని పూర్తిగా అమలుపరిచే సందర్బంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని పూర్తి స్థాయి లో అమలుపర్చాలంటే కేవలం బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమ వుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,కేతిని కుమారి, సరోజ, మర్థమ్మ పాల్గొన్నారు.



## ఉత్తమ స్వచ్ఛంద సేవ సంస్థగా హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్

**ప్రశంసా పత్రం అందజేసిన కలెక్టర్, ఎస్పీ, ప్రభుత్వ విప్**

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

2016 నుంచి ఇప్పటి వరకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ 74వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, ప్రభుత్వ విప్ రేగా కాంతరావు చేతుల మీదగా హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులు లేంటిల్, వినయ్, మనీష్, రవి తేజ, ప్రవీణ్ అందుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ సేవలను గుర్తించి ప్రశంసపాత్రము అందజేసిన ప్రభుత్వానికి, హ్యాపీ టు హెల్ప్ యు ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు, ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులు అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




## మొక్కల రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించిన సింగరేణి యాజమాన్యం

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కార్పొరేట్ పరిధి సెంట్రల్ వర్క్ షాప్‌లో ఫిట్టర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి కొట్టురి నుర్వి రాజశేఖర్ కు పర్యావరణ పరిరక్షణ కొరకు 940 రోజులుగా మొక్కలను నాటుతూ వేలాది మొక్కలను పంచుతూ, ప్లాస్టిక్ నిర్మూలనతో పాటుగా కాటన్ బ్యాగులను పంచుతూ చేస్తున్న వారి సేవలను సింగరేణి యాజమాన్యం గుర్తించి రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన రిపబ్లిక్ డే కార్యక్ర మంలో డైరెక్టర్ ఫైనాన్స్ బలరామ్ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికేట్ జ్ఞాపికల శాల్‌తొ సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా టీజీవో జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అశోక్ చౌహాన్, దస్తగిరి, శ్రీనగర్ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, టివిపిఎస్ ప్రెసిడెంట్ సతీష్‌లు రాజశేఖర్‌ను అభినందించారు.

# స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల తిరోగమనంలో దేశం
- నియోజకవర్గంలో హాత్ సే హాత్ కార్యక్రమానికి శ్రీకారం
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని, ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారనీ, 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారనీ స్వాతంత్ర్య ఫలాలు ప్రతిఒక్కరికి అందాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. గురువారం భారత గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధి సుజాతనగర్ మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో పేదరికం అంతరించిపోవాలని, ప్రజలంతా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. దేశ, రాష్ట్ర ప్రజలు, రైతులు, మహిళలు, పేదల కోసం మనమందరం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. స్వతంత్ర భారత గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం గొప్ప అవకాశమని ఇదే విషయాన్ని నేటి తరం పిల్లలకు తెలియచేయాలనీ, స్వాతంత్ర్యం అంటే ఏమిటనే విషయంపై అవగాహన పెంచాలని సూచించారు. ఆంగ్లేయుల పాలనలో దేశం, ప్రజలు బానిసలుగా బతికారని, వారి నుంచి స్వేచ్ఛ కోసం మహాత్మాగాంధీ వంటి స్వాతంత్ర్య సమరయోధులు అనేకమంది పోరాటం చేసి రెండు వందల ఏండ్ల పరాయి పాలన నుంచి మనకు విముక్తి కల్పించారని చెప్పారు. అయినప్పటికీ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తు దేశాన్ని మరింత వెనక్కి తీసుకోని వెళుతున్నాయని అయన ధ్వజమెత్తారు. మండల కేంద్రం సుజాతనగర్‌తో పాటుగా సీతంపేట బంజర గ్రామంలో జాతీయ పతాకంతో పాటుగా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నాగా సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైడా రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి శ్రీనివాస్, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీమ్ పాషా, ఓబీసీ సుజాతనగర్ నగర్ మండల అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, ఓబిసి జిల్లా కన్వీనర్ బాలుభద్రరావు, సుజాతనగర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి వెంకటరమణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం.లక్ష్మణరావు, మోడు.రాందాస్, చిమట చంద్రయ్య, పైడా.జగదీశ్, ధారావత్ శ్రీను, బాధావత్. రాంబాబు, వంగల.శ్రీను బాబూలాల్,యువజన కాంగ్రెస్ నాయకులు చిన లింగన్న, రాచబంటి.నాగరాజు, తేజావత్ సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







## బెస్ట్ మున్సిపాలిటీగా కొత్తగూడెం

### ప్రశంసా పత్రం అందుకున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

74వ గణతంత్రదినోత్సవ వేడుకలను పాల్వంచ, నవభారత్ వద్ద కొత్తగా నిర్మించబడిన కలెక్టరు కార్యాలయము నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రములో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిలో ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించబడినటువంటి వారిలో ఉత్తమ మున్సిపలిటిగా కొత్తగూడెం ఎంపిక చేశారు. దీనిలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేట్ దురిశెట్టి అనుదిప్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రశంసా పత్రములను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పురపాలక సంఘము సిబ్బంది బి.ప్రభాకర్, డి.రాము, ఆర్.చంద్రమౌళి, షేక్.ఇమ్రాన్, ఎ.స్వప్న, యండి. సలీఉద్దిన్, రామారావు ,సలీమ్ జవాన్లు, యం.ప్రసాద్ జేసీబీ డ్రైవర్ ఉన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

రామవరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రామవరం సెంటర్లో మరియు టిఏడీయు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆరో వార్డులోని జిమ్ము ఎదురుగా జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గౌస్, సూరిబాబు, దొమ్మేటి నాగేశ్వరరావు, కూరగాయల శీను, మజీద్, డాబా నాగేశ్వరరావు, బోదసు కనకరాజు, రామకృష్ణ, రామ్ కుమార్, సత్యనారాయణ, తిరుపతి, నగేష్, కత్తి శ్రీనివాస్ ,వెంపటి రవికుమార్ ,వెంపటి పెంటయ్య, వేణు, ఆదేపు వెంకటేశ్వర్లు,శేఖర్, ఇస్మాయిల్,నరేష్ ,కన్ని, ప్రసాద్, గోపి కృష్ణ, తాడు పట్టణ అధ్యక్షుడు జానీ వెంకట్ మర్రి కృష్ణ నరేష్ రమేష్ మాధవరావు చంటి, సదా,మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.







# బుల్లెట్‌పై రేగా..

- కొత్తగూడెం రేగా యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

**శామ్, జనవరి26(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రేగా యూత్ ఆధ్వర్యంలో ఇల్లెందు క్రాస్ రోడ్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు నిర్వహించిన 200 బైకులు, 30 కార్లు ర్యాలీలో పాల్గొని బుల్లెట్ బైక్ నడిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రేగా యూత్ ఇంచార్జి పోతురాజు రవి, జక్కం సందీప్, అలీ బేగ్, ఎస్కే షారుఖ్, సునారీ సునీల్, డిజె నవీన్, చిట్టి, సాయి, శివ, పవన్,



అఫ్రోజ్, కుమార్, వెంకటేష్, జోషి, సాయిప్రభ, సునీల్, సాయి, ప్రణీత్, సాయిరామ్ భార్గవ్, విశాల్, చందు, యోగి తదితరులు పాల్గొన్నారు.